# పత్రికా ప్రకటన

తేది.06.09.2017.

## బస్సు డ్రైవర్‌ను కొట్టి బస్సు అద్దాలు పగలకొట్టిన నలుగురు నిందితుల అరెస్టు

ది.5.09.2017వ తేది రాత్రి 09.20 గంటల సమయంలో ఎపి16టిహెచ్8658 ఆర్‌టిసి బస్సును (హైర్‌బస్సు) బందర్‌లో బయలుదేరి విజయవాడ వస్తూండగా ఉయ్యూరు తాండవలక్ష్మీ దియేటర్‌వద్ద ఒక వ్యక్తి రోడ్డుపై అడ్డంగా నిలబడగా అది గమనించిన బస్సు డ్రైవర్ హారన్ కొట్టగా అతను బూతులు తిడుతుండగా అతనితో గొడవ ఎందుకని డ్రైవర్ బస్సుని అతనిని తప్పించి విజయవాడ వైపు అస్తుండగా, విజయవాడ పోరంకి గ్రామ పరిధిలో వున్న ప్రియా పచ్చళ్ళ కంపెని వద్దవున్న స్పీడు బ్రేకర్ వద్ద బస్సు బ్రేక్ వేసి నెమ్మదిగా స్పీడు బ్రేకర్ దాటుచుండగా ఉయ్యూరులో రోడ్డుకు అడ్డంగా నిలబడిన అదే వ్యక్తి రాత్రి 11.15 గంటల సమయంలో ఎపి16టియఫ్9221 నెంబరు గల ఆటోలో వచ్చి స్పీడు బ్రేకర్ వద్ద అతని ఆటోను బస్సుకు అడ్డం పెట్టి బస్సును ఆపగా డ్రైవర్ బస్సును రోడ్డు ప్రక్కగా తీసి ఆపగా ఆటోలో వచ్చిన ఇద్దరు ఆటోలో నుండి దిగి బస్సు ఎక్కి డ్రైవర్ సీటులో వున్న డ్రైవర్‌ను చేతులతో కొట్టి, బూతులు తిట్టి, చంపేస్తాము అని బెదిరించి చేతులతో కొడుతూ డ్రైవర్ మెడలో వున్న కండవ పట్టుకొని సీటులో నుండి బయటకు లాగాటానికి ప్రయత్నించగా కండక్టర్ మరయు ఇతర పాసింజర్లు వారిని ఆపటానికి ప్రయత్నించగా ఇంతలో మరియొక ఆటో ఎపి16టిహెచ్0703 ఆటోలో మరో ఇద్దరు వ్యక్తులు డ్రైవర్‌వైపుకు వచ్చి దిగరా నాకొడకా లని బూతులు తిట్టినట్లు బస్సులో ఉన్న ఇద్దరు క్రిందకు దిగి, నలుగురు కలిసి బస్సు పైకి రాళ్ళువిసిరి, బస్సు యొక్క వెనుక అద్దం మరియు ఎడమ వైపు చివర కిటికి అద్దం పగలకొట్టి ఆ నలుగురు వారు వచ్చిన ఆటోలో పారిపోయినట్లు గూడూరు గ్రామానికి చెందిన తిల్లారి కిరణ్ బాబు (26) అను అతను ఇచ్చిన పిర్యాదుపై పెనమలూరు పోలీసువారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినారు.

దర్యాపులో భాగంగా పిర్యాది దారుడు ఇచ్చిన ఆటోనెంబర్ల ఆదారంగా నిందితులను ది.06.09.2017వ తేది సాయంత్రం 6.00 గంటలకు పోరంకి , చేపల కుండీలు వద్ద నిందితులైన 1) మండవ నాగ శ్యామ్, 2) చికా ప్రదీప్ కుమార్, 3) రావి అమర్ నాద్ మరియు 4) మేదూరి రవీంద్ర అను ఉయ్యూరు వరియు యాకమూరుకు గ్రామాలకు చెందిన ఈ నలుగురిని అరెస్టు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏసిపి సెంట్రల్ శ్రీ ఎన్.సత్యానందం గారు, పెనమలూరు ఇన్‌స్పెక్టర్ శ్రీ దామోదర్ గారు మరియు ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --